

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు అవకాశం

నిజామాబాద్ అర్బన్, మే 15: ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించేందుకు రూ.1000 అపరాధ రుసుముతో చివరి అవకాశం ఉందని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16వరకు చెల్లించే అవకాశం ఉందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఫలితాల ఆధారంగానే పదవులు!

- జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాల పైనే కిందిస్థాయి నేతల రాజకీయ భవిష్యత్తు
- గెలుపు ఆధారంగానే పార్టీ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం





నిజామాబాద్, మే 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు జిల్లాలో రాజకీయ మార్పులకు కారణం కానున్నాయి. ఫలితాల ఆధారంగానే నేతలకు పదవులు దక్కనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలతో కింది స్థాయి నేతలు నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ పడటంతో పాటు ఇతర పదవుల కోసం ప్రయత్నాలు చేయనున్నారు. ఫలితాలను బట్టి గెలిచిన పార్టీలోకి ఎక్కువ మొత్తంలో నేతలు వలస పోనున్నారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీల తరఫున పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఈ ఎన్నికల ఫలితాలతోనే నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులను పొందనున్నారు. ఏ మాత్రం గెలుపు ఓటముల తేడా జరిగిన చాలా మంది నేతల రాజకీయ ప్రాధాన్యం తగ్గే అవకాశం ఉంది.

ఫలితాలపైనే నేతల భవిష్యత్తు


పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కిందిస్థాయి నేతల రాజకీయ పదవులలో మార్పులు తీసుకురానున్నాయి. ఏ పార్టీ అభ్యర్థి గెలిచినా ఆ వైపు ఇతర పార్టీల నేతల వలసలు ఉండనున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా జాతీయ స్థాయిలో ఈ ఎన్నికల ఫలితాలు కీలకం కానున్నాయి. జిల్లాలో ఏ పార్టీ అభ్యర్థి ఎంపీగా గెలుస్తారో ఆ వైపు ఎక్కువ మంది కిందిస్థాయి పార్టీల నేతలు మొగ్గు చూపనున్నారు. వచ్చే ఐదేళ్లలో తమ రాజకీయ భవిష్యత్తును వెతుక్కునేందుకు ఆవైపు వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సమయంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. తమ అభ్యర్థులు గెలుపు కోసం ప్రయత్నాలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ వరకు ఈ ప్రయత్నాలను కొనసాగించారు. అభ్యర్థి కోసం మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో ఎక్కువ మొత్తంలో పనిచేశారు. పోలింగ్ బూత్‌ల వారీగా తమవంతు ప్రచారాన్ని నిర్వహించి ఓటర్ల మద్దతును కూడగట్టే ప్రయత్నాలను చేశారు. ఈ ఎన్నికల్లో గెలిచే పార్టీ అభ్యర్థిని బట్టి రాజకీయ మార్పులు ఎక్కువగా ఉండనున్నాయి.

నాలుగు నెలల క్రితం ముగిసిన సర్పంచుల పదవీకాలం

ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో సర్పంచుల పదవీ కాలం నాలుగు నెలల క్రితమే ముగిసింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలో అధికారులే ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. రోజువారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సర్పంచ్ పదవీకాలం ముగియగా జూన్ నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ముగియనుంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత వీటి ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. సర్పంచుల ఎన్నికలు పార్టీ రహితంగా జరగనున్నాయి. పార్టీ గుర్తు లేకున్నా ఆయా పార్టీల మద్దతు ఉన్న వారే గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికవుతున్నారు. వారే ఐదేళ్లు కొనసాగుతున్నారు. మండల స్థాయిలో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు మాత్రం పార్టీ గుర్తుల ఆధారంగానే నిర్వహిస్తారు. ఈ ఎన్నికల్లో ఆయా పార్టీల తరఫున కిందిస్థాయి నేతలు పోటీ చేయనున్నారు. ఎంపీపీలుగా, జడ్పీ చైర్మన్‌లుగా మెజార్టీ వచ్చిన పార్టీ సభ్యులే రిజర్వేషన్‌కు అనుగుణంగా ఎన్నిక కానున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఆ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఐదేళ్ల పాటు అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల నుంచి ఎక్కువ మంది నేతలు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎక్కువగా కాంగ్రెస్‌లో చేరారు. జడ్పీటీసీ నుంచి ఎంపీటీసీల వరకు పదవుల్లో ఉన్నవారు మరోసారి పోటీకి సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే రిజర్వేషన్ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే వారే పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్లు మారిస్తే తమ కుటుంబ సభ్యులను కానీ అనుచరులను కానీ రంగంలోకి దించేందుకు సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఏ పార్టీకి అనుకూలంగా వస్తాయో ఆ పార్టీ వైపు స్థానిక సంస్థల నేతలు ఎక్కువగా వలసలకు పోనున్నారు. వారే చేరిన పార్టీ నుంచి పోటీకి ప్రయత్నాలు చేయనున్నారు. జిల్లాలో ప్రస్తుతం గత ఐదేళ్లుగా బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులే జడ్పీటీసీలుగా, ఎంపీటీసీలుగా, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఉన్నారు. మున్సిపాల్‌లో వారే ఉన్నారు. గత శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎక్కువ మంది వలస వెళ్లారు. ప్రస్తుతం కొద్దిమంది మాత్రమే జడ్పీటీసీలు, ఎంపీపీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలకు కూడా కీలకం కానున్నాయి. కిందిస్థాయి నేతలు ఇప్పటికే నామినేటెడ్ పదవుల కోసం పోటీ పడుతున్నారు.

సీనియర్ నేతల ప్రయత్నాలు

సీనియర్ నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు కొంత మందికి రాగా మరికొంత మంది ఇంకా ప్రయత్నాల్లో ఉన్నారు. రాష్ట్ర స్థాయి పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కిందిస్థాయి నేతలు జిల్లా స్థాయిలోని నామినేటెడ్ పోస్టుల పై నజర్ పెట్టారు. గ్రంథాలయ సంస్థ, నుడా, మార్కెట్ కమిటీల పోస్టుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వస్తే ఎక్కు వ మందికి అవకాశాలు రానున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పనిచేసిన వారికి పదవులు దక్కనున్నాయి. ఇదే రీతిలో బీజేపీ నేతలు కూడా ఆశలు పెట్టుకున్నారు. ఈ ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఫలితాలు వస్తే స్థాని క సంస్థల్లో ఎక్కువగా సీట్లు సాధించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటి నుంచే ప్రయత్నాల్లో ఉన్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక సంస్థల్లో మెరుగైన ఫలితాలు బీజేపీ సాధించడం లేదు. మున్సిపల్‌లో సీట్లు సాధించిన గ్రామ పంచాయతీలో మాత్రం తక్కువగా ఉంది. పదేళ్లుగా అన్ని స్థానిక సంస్థల్లో పదవులను అనుభవించిన బీఆర్ఎస్ నేతలు కూడా తిరిగి ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఎలాగైనా మళ్లీ సాధించేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తంగా ఈ ఎన్నికల ఫలితాలు జిల్లాలోని కిందిస్థాయి నేతల రాజకీయ భవిష్యత్తును మార్చనున్నాయి. ఏ పార్టీ అభ్యర్థి ఎంపీగా గెలుస్తారో ఆ పార్టీ తరఫున ఎక్కువ మంది స్థానిక సంస్థలకు పోటీ పడే అవకాశం ఉంది.





ఘాటెక్కిన పచ్చిమిర్చి

- జిల్లా మార్కెట్‌లో పచ్చిమిర్చి ధర పైపైకి
- బహిరంగ మార్కెట్‌లో కిలో 120 రూపాయలు

బోధన్‌రూరల్, మే 15: రోజురోజుకూ పెరుగుతున్న కూరగాయల ధరలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. అన్ని రకాల కూరగాయల ధరలు కిలో 50రూపాయల పైనే పలుకుతున్నాయి. పచ్చిమిర్చి ధర ఏకంగా 120రూపాయలకు చేరింది. నెల రోజుల క్రితం 50, 60 రూపాయలు ఉన్న పచ్చిమిర్చి క్రమంగా 120రూపాయలకు చేరింది. దీంతో పచ్చిమిర్చి కొనాలంటేనే వినియోగదారులు వణికిపోతున్నారు. పచ్చిమిర్చి సరిగా పండకపోవడంతో మార్కెట్‌లో పచ్చిమిర్చి ధర మగ్గుమంటుంది. నిత్యావసర సరుకుల ధరలు అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం టమాట 150రూపాయలకు కిలో పలకింది. ప్రస్తుతం పచ్చిమిర్చి ముట్టనివ్వకుండా ధర పైపైకి పాకుతోంది. కూరగాయల ధరలు సైతం రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. కిలో బీరకాయ రూ.80, బెండకాయ, కాకరకాయలు రూ.70, క్యారెట్, దొండకాయ రూ.60, కూరగాయల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. పెరిగిన ధరలతో కూరగాయలు కొనలేక కొంతమంది పచ్చళ్లతో భోజనం చేయలేక ప్రజలు అల్లాడుతున్నారు.

పచ్చిమిర్చి కొనేటట్టు లేదు..

: లక్ష్మి, గృహిణి, బోధన్



పచ్చిమిర్చి కొనాలంటేనే భయమేస్తోంది. పచ్చిమిర్చి ధర ఘాటెక్కింది. రోజు ఏదో ఒక కూరగాయ ధర అమాంతంగా పెరుగుతూ పోతుంది. మొన్నటి వరకు 80రూపాయలు అమ్మిన పచ్చిమిర్చి బుధవారంతో 120రూపాయలకు పెరిగింది.

తగ్గిన పచ్చిమిర్చి పంట దిగుబడి

అనుకున్న రీతిలో రైతన్న పంట పొలాల్లో పచ్చిమిర్చి దిగుబడి రాకపోవడంతో పచ్చిమిర్చి ధర ఘాటెక్కింది. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ఆశించిన మిర్చిపంట చేతికి రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పరిస్థితుల్లో సరైన సమయానికి సాగునీరు లేక, అకాల వర్షాల వల్ల కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. దీంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. ప్రతికూల పరిస్థితులలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసిన సరైన రాబడి లేక పంటలు చేతికి రాకపోవడంతో కూరగాయల ధరలు పెరుగతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో టమాట, పచ్చిమిర్చితో పాటు అన్ని రకాల కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలం సీజన్ కావడంతో పాటు ప్రతి ఇంట్లో ఫంక్షన్‌లలో పచ్చిమిర్చి వినియోగం ఎక్కువగా ఉంటుంది. మిర్చితోపాటు ఇతర కూరగాయల ధరలు స్వల్పంగా రోజురోజుకూ పెరుగుతున్నాయి.

గత నెల కంటే అధికం

గత నెలలో టమాట 20నుంచి 30రూపాయలకు విక్రయించగా ప్రస్తుతం 40రూపాయలకు పెరిగింది. 20రూపాయలు ఉన్న ఉల్లి 30రూపాయలకు చేరింది. కూరగాయలు, ఆకు కూరల ధరలు ఇలా పైపైకి పెరుగుతూనే ఉన్నాయి. నిమ్మకాయల ధరలు సైతం ఆకాశన్నంటుతున్నాయి.



సూచిక బోర్డు లేని నాగాపూర్ రోడ్డు



కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ప్రమాదకర మలుపు

ప్రమాదకరంగా మలుపులు

కమ్మర్‌పల్లి, మే 15: మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రమాదాలకు నెలవుగా మారుతోంది. నిజామాబాద్-జగిత్యాల జిల్లాల సరహద్దు మండలమైన కమ్మర్‌పల్లికి అటు మోర్తాడ్ మండలం ఇటు జగిత్యాల జిల్లా సరహద్దు గండి హనుమాన్ వరకు కేవలం ఆరు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఉంటుంది. అయితే స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న 90 డిగ్రీల మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. అలాగే జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న తిమ్మాపూర్, కమ్మర్‌పల్లి మండల కేంద్రం శివారులోగల నాగాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వద్ద సూచిక బోర్డులు లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా గ్రామల నుంచి జాతీయ రహదారిపైకి వచ్చే వాహనాలు స్పీడ్‌గా మెయిన్‌రోడ్డు పైకి రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు ప్రమాద మలుపులవద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రహదారులకి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల పై భాగాలను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు అధికారులను కోరుతున్నారు.



జోరుగా ధాన్యం కొనుగోళ్లు

- జిల్లాలో ఇప్పటి వరకు 4లక్షల 20వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు
- మరో వారంలోపు కొనుగోలు పూర్తి చేసేందుకు అధికారుల ఏర్పాట్లు
- ఇప్పటి వరకు మొత్తం రూ.916 కోట్లు విలువైన ధాన్యం కొనుగోలు

నిజామాబాద్, మే 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో అకాల వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తుండగా అధికారులు మాత్రం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశారు. మరో వారంలోపే కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే 90శాతానికి పైగా ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసిన అధికారులు మిగిలిన ధాన్యాన్ని సేకరించేందుకు ఏర్పాట్లు చేశారు. వారంలోపు కొనుగోళ్లను పూర్తి చేసి కేంద్రాలను మూసివేయనున్నారు. జిల్లాలో ఈ యాసంగిలో 4లక్షల 5వేల ఎకరాలకు పైగా రైతులు వరిసాగు చేయగా మెజార్టీ రైతులు వ్యాపారులతో అమ్మకాలు చేశారు. సగానికి పైగా ధాన్యాన్ని మద్దతు ధరకు మించి వ్యాపారులకు అమ్మారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలోపే రైతులు ఎక్కువ మొత్తంలో మిల్లర్లు, వ్యాపారులకు ధాన్యాన్ని అమ్మివేశారు. ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న అధికారులు వెంట వెంటనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లు పెరగడంతో మరోవారం లోపు పూర్తి చేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.

4లక్షల 5వేల ఎకరాలకు పైగా ధాన్యం సాగు

జిల్లాలో ఈ యాసంగిలో 4లక్షల 5వేల ఎకరాలకు పైగా ధాన్యాన్ని సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలో వరి వేశారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటల్లో నీళ్లు ఉండటం భూగర్భ జలాలు కూడా అందుబాటులో ఉండటంతో ఇతర పంటల కంటే ఎక్కువగా వరిపంటను వేశారు. మొత్తం యాసంగి విస్తీర్ణంలో 80 శాతం వరకు ఈ పంటనే సాగు చేశారు. జిల్లాలో ఈ యాసంగిలో మొత్తం 11.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ దిగుబడిలో ఆరున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరకు సన్నరకం వస్తుందని అంచనాకు వచ్చారు. మిగతా జిల్లాల కంటే ముందుగానే పంటలు సాగు చేసిన రైతులు మార్చి 4వ వారం నుంచే పంటలను కోయడం మొదలు పెట్టారు. చేతికి వచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరకే వ్యాపారులకు అమ్మకాలు చేశారు. ముందుగా పంటలు కోసిన రైతులు ఎక్కువ మొత్తంలో వ్యాపారులకే ఇచ్చారు. కొంత మంది వ్యాపారులు సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధరకు మించి కొనుగోలు చేశారు. జిల్లాలోని మిల్లర్లతో పాటు ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు వచ్చి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఏపీలోని కర్నూల్, ప్రకాశం జిల్లాల నుంచే కాకుండా కర్నాటక నుంచి బల్లారి, రాయచూర్ నుంచి వ్యాపారులు వచ్చి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరకు వ్యాపారులే ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

జిల్లాలో 480 కేంద్రాల ఏర్పాటు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో నెలన్నర క్రితం ధాన్యం కొనుగోలుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో మొత్తం 480 కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను మొదలు పెట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు 4లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 64వేల మంది రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకున్నారు. సహకార సంఘాలు, మెప్మా, ఐకేపీతో పాటు మార్కెట్ కమిటీల ద్వారా ఈ ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేశారు. క్వింటాలుకు ఏగ్రేడ్ రకం రూ.2203లకు, సాధారణ రకం రూ.2183లకు కొనుగోలు చేశారు. జిల్లాలో అన్ని మండలాల పరిధిలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ధాన్యాన్ని సేకరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలను సమకూర్చి మిల్లర్లకు పంపించారు. అకాల వర్షాలు గత నెలన్నరగా పడుతుండటంతో రైతులు ఆందోళన చెందగా వెంటవెంటనే కొనుగోలు పూర్తి చేయడంతో పాటు వాహనాల ద్వారా కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని పంపించారు. ఇంకా రైతుల వద్ద 30వేల మెట్రిక్ టన్నుల వరకు కొన్ని గ్రామాల పరిధిలో ధాన్యం ఉన్నట్లు గుర్తించిన అధికారులు వారంలోపు ఆ మొత్తాన్ని కూడా కొనుగోలు చేసి కేంద్రాలను ఎత్తివేసేందుకు సిద్ధమవుతున్నారు.

రూ.916 కోట్ల ధాన్యం కొనుగోలు

జిల్లాలో ఇప్పటి వరకు 916 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అధికారులు సేకరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మెప్మా, ఐకేపీ, మార్కెట్ కమిటీల ద్వారా సేకరించిన ధాన్యానికి అనుగుణంగా రైతుల పేరున ట్యాబ్ ఎంట్రీ చేస్తున్నారు. వారి ఖాతాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులను బ్యాంక్ ఖాతాలోనే జమ చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి 770కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. మిగతా డబ్బులను కూడా వారంలోపు జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం ఇంకా కొద్దిగానే ఉందని వారం రోజుల్లోపు పూర్తి చేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చంద్రప్రకాశ్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జగదీశ్‌లు తెలిపారు. ఎక్కువ ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకున్నట్లు తెలిపారు. ఇక రైతుల వద్ద కొద్ది ధాన్యం ఉందని ఈ వారంలోపు పూర్తి చేస్తామని వారు తెలిపారు.



ఎస్వీ డిగ్రీ కళాశాలలో జాబ్ ఫెయిర్

నిజామాబాద్అర్బన్, మే15: నగరంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో జాబ్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్ తెలిపారు. దీనిలో భాగంగా టాటా ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ అడ్డా, పేటీఎం, ఆక్సిస్ బ్యాంక్, ఫాక్స్‌కాన్, వివిధ కంపెనీలు అధికారులు పాల్గొనున్నారని కళాశాల పిన్సిపాల్ తెలియజేశారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం ఉదయం 9 గంటలకు హాజరై పర్సనల్‌రౌండ్, హెచ్ఆర్ రౌండ్‌లకు హాజరు కాగలరని ఆయన తెలిపారు. విద్యార్థులు జాబ్ ఫెయిర్‌లో పాల్గొనే వారు రెజ్యూమ్, విద్యార్హత సర్టిఫికెట్లు, రెండు ఫొటోలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ కోరారు.

దోమకొండలో రేణుకా ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవం

దోమకొండ, మే 15:మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ 19వ వార్షికోత్సవము సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ కమిటీ, గౌడ సంఘం సభ్యులు బుధవారం తెలిపారు.20న సోమవారం ఉదయం 9.15కు గణపతి పూజ, పుణ్యహావాచనము, అమ్మవారికి అభిషేకము, అలంకరణ, హారతి, మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణ, 21న మంగళవారం ఉదయం 10.25 కు శ్రీ రేణుకా ఎల్లమ్మ, జమదగ్నిల కల్యాణము, అమ్మవారికి ఓడి బియ్యంసమర్పణ,తీర్థప్రసాద వితరణ,రాత్రి 7.15 కు అమ్మవారికి బోనాల సమర్పణ, రాత్రి 9 గంటలకు మిద్దె రామాగౌడ్ శిష్య బృందంచే ఒగ్గు కథఉన్నట్లు తెలిపారు.22న బుధవారం ఉదయం 8 గంటలకు తిరుగు బోనాలు, పుట్ట ఎల్లమ్మ వద్ద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మదర్సా విద్యార్థులకు స్కూల్ బ్యాగుల అందజేత

నవీపేట,మే15: మండలంలోని స్టేషన్ ఏరియాలోని మదర్సా విద్యార్థులకు బుధవారం స్కూల్ బ్యాగులు అందజేశారు. వేసవి శిక్షణ పొందుతున్న 120మంది విద్యార్థులకు ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షకీల్, అఫ్రోజ్ ఖాన్, జాఫర్, ముస్తాక్, జమీల్, నజీబ్, ఇమ్రాన్, జమీర్, జబీ, ఫసి, హాజర్ తదితరులున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.30am
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.20am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 11.00am | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40pm
జీవీకేఎమ్ - మదీనగూడ 2.15pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.40pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm | పిసీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25pm
ఎస్‌2 - వరంగల్ | వేణుమాల్ - నిజామాబాద్ | పరమేశ్వరి - కొత్తగూడెం
తిరుమల - కరీంనగర్ | వెంకటరమణ 70 - జడ్చర్ల | లక్ష్మి 70ఎంఎం - కోరుట్ల
SHIVA SAI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,6.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీకృష్ణ టాకీస్ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.20pm | నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.35pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.45am | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.25pm
పివిఆర్ - ముసారాంబాగ్ 2.10pm | పిసీ ప్లానెట్ - కొంపల్లి 10.50am
ఎస్‌2 సోమ - మల్లాపూర్ 5.05pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55,7.35
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.20am | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
జీవీకేఎమ్ - మదీనగూడ 11.50am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

రేపే బ్రహ్మాండమైన విడుదల



CONTACT - 9849703118

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,2.30,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00am | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,9.45
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00,11.45,2.45,6.45,9.45 | మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30
గోకుల్ 70 - ఎర్రగడ్డ 11.15,2.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.15pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
సినీమార్క్ - ఆర్.సి.పురం 4.15pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25pm
పిసీ ప్లానెట్ - కొంపల్లి 1.25pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 7.50,11.20
ఏషియన్ రాధిక - కాప్రా 4.10pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 7.10pm
CONTACT - 7799172022

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తాక్లూరి 70 - ఇసిఐఎల్ 2.15,9.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15pm
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,6.30
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 9.15pm
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,6.00
తాక్లూరి 70 - ఇసిఐఎల్ 11.15,6.15 | గణేష్ 70 - శంషాబాద్ 11.15,6.00
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 9.35pm
ముకుంద్ - మేడ్చల్ 11.00,6.00
GLOBAL CINEMAS RELEASE

పోలీసుల అతిథి గృహం పూర్తయ్యేదెన్నడో?

● ఎడపల్లిలో పనికి రాకుండా పోయిన సిబ్బంది నివాసాలు ● ఇబ్బందుల్లో పోలీసు అధికారులు


ఏళ్ల తరబడి నిర్మాణంలోనే ఉన్న ఎస్సై నివాసపు గృహం


పనికి రాకుండా ఉన్న సిబ్బంది నివాసాలు

ఎడపల్లి, మే 15: ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రజల శాంతిభద్రతలను కాపాడే రక్షణ శాఖ సిబ్బందికి నిలువ నీడ లేకుండా పోయింది. విధులు నిర్వహించేదుకు పోలీస్ ఠాణా ఉన్న, కాసేపు సేద తీర్చుకునేందుకు అటు పోలీస్ అధికారులకు, ఇటు సిబ్బందికి ఎలాంటి విశ్రాంతి అతిథి గృహం లేకపోవడం శోచనీయం. ఎడపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో సుమారు 20 నుంచి 25 మంది వరకు వివిధ స్థాయిలో అధికార సిబ్బంది పనిచేస్తున్న, వారికి విడిది భవనాలు, విశ్రాంతి భవనాలు, నివాస గృహాలు లాంటి ఏరకమైన మౌలిక వసతులు లేవు. దీంతో పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్సై నుంచి మొదలుకొని అన్ని స్థాయిల సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి నిత్యం విధులకు హాజరవుతున్నారు.

● పనికి రాకుండా పోయిన సిబ్బంది నివాసాలు

ఎడపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గత 15 ఏళ్ల క్రితం సిబ్బంది పనిచేస్తూ అక్కడే నివాసం ఉండేందుకు కొన్ని క్వార్టర్స్ ఉండేవి. అవి వర్షాలకు, ఈదురు గాలులకు పూర్తిగా ధ్వంసమై కూలిన గోడలు, పిచ్చి మొక్కలతో ప్రస్తుతం ఎందుకు పనికి రాకుండా పోయాయి.

● ఎస్సై అతిథి గృహం పూర్తయ్యేదెన్నడో?

ఎడపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై నివాసం ఉండేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని గృహ నిర్మాణ శాఖ గత 10 ఏళ్ల క్రితం కొన్ని నిధులు మంజూరు చేసి అతిథి గృహ భవన నిర్మాణ పనులు ప్రారంభించింది. ఆనాటి నుండి నేటి వరకు నిధులలేమి కారణంతో భవన నిర్మాణ పనులు కొనసా...గుతూనే ఉన్నాయి. దీంతో విధులకు వచ్చిన ఎస్సై సైతం స్టేషన్ పరిధిలోని చుట్టు పక్కల అద్దె ఇళ్లలో ఉండడం తప్పడం లేదు. ఇప్పటికైనా బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిలో ఉన్న ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందికి, స్థానిక ఎస్సైకి నివాసపు ఇండ్లు తప్పని సరిగా పూర్తి స్థాయిలో నిర్మించి ఇవ్వాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

కోనాపూర్ డబుల్ కాలనీలో తాగునీటి కటకట

● ఐదు రోజుల నుంచి తాగునీరు లేక కాలనీ వాసుల ఇక్కట్లు ● అధికారులు పట్టించుకోని వైనం ● ఇబ్బందుల్లో కాలనీ వాసులు

బాన్సువాడ, మే 15 : వేసవి కాలంలో తాగునీటి కటకట మొదలైందని చెప్పవచ్చు. ఎందుకంటే ఇంత వేసవి కాలంలో కూడా ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టినప్పటికీ కొన్ని గ్రామాల్లో మాత్రం తాగునీటి కటకట కండ్లకు కట్టినట్లు కనిపించింది. బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గత ఐదు రోజుల నుంచి తాగునీటి సరఫరా లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. గత ఐదు రోజుల నుంచి బోరు మోటారు చెడిపోయిన ఏ ఒక్క అధికారులు కాని నాయకులు కాని పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉంటే అధికారులు మాత్రం బిజీ బిజీగా ఉన్నామని చెబుతూ కాలనీ వాసులకు మాట దాట వేసేయడం ఎంత వరకు సమంజసమని అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు బీజీ ఉన్నప్పటికీ గ్రామాల్లోని కింది స్థాయి సిబ్బందితోనైనా బోరు మోటారు మరమ్మతు చేయించి కాలనీలలో నీటి సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఎన్నికల బిజీ అంటూ మాటలు దాట వేయడం ఎంత వరకు సమంజసమని కాలనీ వాసులు మండి పడుతున్నారు. ఏదేమైనా గత ఐదు రోజుల నుంచి తాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్న ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదని వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చేపడతామని కాలనీ వాసులు పేర్కొంటున్నారు.


కోనాపూర్‌లో నీటి కోసం ఎదురు చూస్తున్న కాలనీ వాసులు

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

తాగునీటి సమస్య పరిష్కారంలో ఆలస్యమైంది. బోరు మోటారు చెడిపోయింది వాస్తవమే. రేపటిలోగా వెంటనే బోరు మోటారు రిపేర్ చేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. కాలనీ వాసులకు తాగునీటిని అందజేస్తాం.

- సత్యనారాయణ, ఎంపీవో గ్రామ ప్రత్యేక అధికారి కోనాపూర్

మెప్మా ఆర్పీ రాజీనామా

ఆర్మూర్‌టౌన్,మే15: మున్సిపల్ పరిధిలోని 35వార్డు మెప్మా ఆర్‌పీ గంగామణి బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజుకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజు ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించినందుకు రాజీనామా చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

● ఆర్పీపై బీజేపీ నాయకుల ఫిర్యాదు

పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ రాజుకు బీజేపీ నాయకులు ఆర్పీ గంగామణిపై ఫిర్యాదు చేశారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని 54వ పోలింగ్ బూత్‌లో ప్రచారం నిర్వహించినట్టు ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోడ్డు పక్కన చెట్ల నరికివేత


మంగళ్‌పాడ్‌లో చెట్లను నరికి వేసిన దృశ్యం

ఎడపల్లి,మే 15: ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో కుర్నాపల్లి-ఎడపల్లి ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న చెట్లను బుధవారం ఓ కాంట్రాక్టర్ తన కూలీల చేత నరికి వేయించాడు. గ్రామంలోని ఓ వ్యక్తి తన ఇంటి ఆవరణలో ఉన్న చెట్టును నరకడానికి ఓ కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదుర్చుకుని కూలీలను తెప్పించుకున్నాడు. అయితే ఆ కూలీలు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లను నరికి వేయడంతో విషయం తెలుసుకున్న కొందరు గ్రామస్థులు అక్కడికి చేరుకుని కాంట్రాక్టర్‌ను, కూలీలను చెట్లను ఎందుకు నరికి వేస్తున్నావని అడగగా అతను పొంతన లేని సమాధాం చెప్పడంతో, గ్రామస్థులు ఆర్ అండ్ బీ అధికారులను ఫోనులో గ్రామంలో రోడ్డు ప్రక్కన చెట్లను నరికి వేస్తున్నారని, మీరు ఏమైనా అనుమతులు ఇచ్చారా అని వివరణ కోరగా కార్యాలయానికి వస్తే అనుమతులు చూపిస్తానని ధికారులు తెలిపారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేవారు. కాని కొందరు వ్యక్తులు ఎన్నో ఏళ్ళ క్రితం నాటిన చెట్లను తమ వ్యాపారం కోసం అధికారులతో కుమ్మక్కై నరికి వేస్తున్నారని ఇలాంటి వారిపై ఉన్నతా ధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

'అక్రమంగా వేసిన కోకాను తొలగించాలి'

నవీపేట,మే15: మండలంలోని జన్నేపల్లి క్రాసింగ్ వద్ద మాటు కాలువ సమీపంలో అక్రమంగా వేసిన కోకాను వెంటనే తొలగించాలని అధికారులు సంబంధిత వ్యక్తిని ఆదేశించారు. బుధవారం అక్రమంగా వేసిన కోకాను ఇరిగేషన్ ఈఈ మహ్మద్ జానీ, డీఈ బలరాం, ఏఈ శ్రీధర్, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి కవితలు పరిశీలించారు.అక్రమంగా ఇరిగేషన్ స్థలంలో వేసిన కోకాను 24 గంటల్లో తొలగించాలని లేకపోతే పోలీసు సిబ్బంది సహకారంతో తామే తొలగించాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు.


జన్నేపల్లిలో కోకాను పరిశీలిస్తున్న అధికారులు

'పేదలకు అండగా లయన్స్ క్లబ్'


కోటగిరి లయన్స్ క్లబ్ భవనాన్ని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్ లక్ష్మి

కోటగిరి,మే15: పేదల కంటి సమస్యలను పరిష్కరించడంలో లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుందని 320డీ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వేమూరి లక్ష్మి పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో పోల రాఘవేంద్ర, దీప్తిల జ్ఞాపకార్థం నిర్మించిన దీప్తిల మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్మించిన లయన్స్ భవనాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త పోల విఠల్ తనయుడు కోడళ్ల జ్ఞాపకార్థం లక్షలాది రూపాయలు వెచ్చించి లయన్స్ భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రతీ బుధవారం పేదలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను కళ్లద్దాలను అందిస్తామన్నారు. లయన్స్ సేవలను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బస్వేశ్వర్ రావు, శ్రీనివాస్, కొడాలి కిషోర్, శివనాగేశ్వర్‌రావు, హన్మంతరావు, జానకిరావు, అనిల్‌కుమార్, నిశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి'


బట్టాపూర్‌లో పనుల పురోగతిని తెలుసుకుంటున్న ఏఈఈ

ఏర్గట్ల,మే 15: మండలంలోని గ్రామాల్లో ఎంపికైన పన్నెండు ఆదర్శ పాఠశాలలకు సం బంధించిన పనులను బుధవారం అమ్మ ఆదర్శ పాఠశా లల ఏఈ నాగేశ్వర్‌రావు పరిశీ లించారు. ఈసందర్భంగా బట్టాపూర్ గ్రా మంలో జరుగతున్న పనుల పురోగతిపై వివరాలు తెలుసుకుని వచ్చే విద్యా సంవత్సరానికి ఎంపికైన పాఠశాలలో పనులు వేగవంతంగా పూర్తి చేయా లని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం శ్యామ్, ప్రధానోపాధ్యాయులు శేర్లశ్రీనివాస్, సీసీసంతోష్, కట్కం సాగర్‌లు పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో వృద్ధురాలి ఆత్మహత్యా యత్నం

● చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

బీర్కూర్, మే 15: బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సాలే అనసూయ (70) అనే వృద్ధురాలు సోమవారం అర్ధరాత్రి సమయంలో ఒంటిపై డిజిల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. కిష్టాపూర్‌కు చెందిన అనసూయకు రెండేళ్ల క్రితం పక్షవాతం వచ్చింది. ఆమెకాళ్ళు చేతులు పని చేయడం లేదు. మాట కూడా పడిపోయింది. గత రెండేళ్ళుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఇదిలా ఉండగా రోజులాగే సోమవారం రాత్రి అనసూయ ఆమె భర్త ఇంట్లో పడుకున్నారు. వేసవి కాలంకావడంతో ఆమె కుమారుడు, కోడలు డాబాపై నిద్రించారు. అర్ధరాత్రి దాటిన అనంతరం అరుపులు వినిపించడంతోకొడుకు, కోడలు, కిందికి విచ్చ ఇంట్లో చూశారు. అనసూయ మంటల వల్ల కాలిన గాయాలతో ఆరుస్తుంది. మం టలు ఆర్పి 108లో బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు నిజామాబాద్ ఆసుపత్రికి రీఫర్ చేశారు. నిజామాబాద్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ అన సూయ మంగళవారం మృతి చెందింది. కొడుకు గణపతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జీవితంపై విరక్తి చెంది తన తల్లి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిజామాబాద్ జిల్లా అధికారుల ఫోన్ నెంబర్లు

అధికారి హోదా	ఫోన్ నెంబర్
అదనపు కలెక్టర్	9491036922
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)	9491036911
ఆర్‌డివో, బోధన్	9491036893
ఆర్‌డివో, ఆర్మూర్	9491036110
ఆర్‌డివో, నిజామాబాద్	9491036891
ఎడి మార్కెటింగ్	8639223401
జిల్లా వ్యవసాయ శాఖ అధికారి	7288894567
మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్	7288879814
సీడ్స్ జిల్లా మేనేజర్	9849908755
లీడ్ బ్యాంక్ మేనేజర్	9866014673
జిల్లా పౌరసరఫరాల అధికారి	8008301506
జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి	9849960103
జిల్లా పౌరసరఫరాల మేనేజర్	7995050716
జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సిఇవో	9848309807
జిల్లా సహకార అధికారి	9100115747
డిప్యూటీ రిజిస్ట్రార్ సహకార శాఖ	7997590472
జిల్లా మేనేజర్, డెయిరీ	9121160536
సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎన్‌పిడిసిఎల్	9440811579
జిల్లా ఉపాధి కల్పన అధికారి	9618065756
అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయ శాఖ	9491000693
జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902726
జిల్లా అగ్నిమాపక అధికారి	8712699141
ఎడి, మత్స్యశాఖ అధికారి	9182467008
జిల్లా అటవీశాఖ అధికారి	9440810117
ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్	8106977360
డిప్యూటీ డైరెక్టర్ గ్రౌండ్ వాటర్	7032982026
ఈఈ టిఎస్ ఎంఈఐడిసి	8978680888
ఎడి డ్రగ్స్	8333925825
డిప్యూటీ డైరెక్టర్ ఉద్యానవన శాఖ	7997725309
ఈఈ హౌజింగ్ బోర్డు	9849906422
జోనల్ మేనేజర్ టీఎస్ ఐఐసీ	8187073111
అసిస్టెంట్ డైరెక్టర్, చేనేత శాఖ	9000847666
జిల్లా నీటిపారుదల శాఖ అధికారి	9059119378
సూపరింటెండెంట్ ఇంజనీర్, ఐబి	9701375980
డిప్యూటీ కమీషనర్, కార్మిక శాఖ	9492555343
కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ	8978801509
గెజిటెడ్ లైబ్రేరియన్, రీజినల్ లైబ్రరీ	9298153564
అసిస్టెంట్ డైరెక్టర్, గనులు, భూగర్భశాఖ	9440817741
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్	6309506351

బోధన్ డివిజన్ అధికారుల సమాచారం

ఆర్డీవో	9491036893
బోధన్ ఏసీపీ	8712659809
బోధన్ మున్సిపల్ ఛైర్‌పర్సన్	8555939494
మున్సిపల్ కమిషనర్	6305249776
తహసీల్దార్	9491036917
రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్	9397970606
శానిటరీ ఇన్స్‌స్పెక్టర్	9676846754
వాతావరణ శాఖ బోధన్	9885865423
ఎక్సైజ్ శాఖ సీఐ	8712658975
పట్టణ సీఐ	8712659870
రూరల్ సీఐ	8712659871
ఐసీడీఎస్ సీడీపీవో	6303829709
ఆర్టీసీ డిపో మేనేజర్	9959226001
ఆర్టీసీ ఎంక్వైరీ	9848500725
రైల్వే స్టేషన్	9491104601
ప్రభుత్వ జూనియర్ కళాశాల	9959951061
మధుమలంచ జూ. కళాశాల	9182389186
ప్రభుత్వ డిగ్రీ కళాశాల	9494027975
వ్యవసాయ శాఖ	7288894588
ఎంపీడీవో	9849900110
ఎంపీవో	9618935060
ఆర్‌డబ్ల్యూఎస్	9550029442

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రి నెంబర్లు

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్	9849319163
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి	9652698924
ప్రిన్సిపల్, మెడికల్ కళాశాల	7675980012
ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, బోధన్	8008553950
జిల్లా కోఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ	9160170486
జిల్లా కోఆర్డినేటర్ 108	9908929496
జిల్లా బ్లైండ్ కంట్రోల్ సొసైటీ	9849638931

నిజామాబాద్ జిల్లా విద్యా శాఖ

జిల్లా విద్యాశాఖ అధికారి	7995087611
జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి	9848309005
డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్	9849909218
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టిఎస్‌డబ్ల్యుఐడిసీ	9704701603
ప్రభుత్వ గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్	9440019918
ప్రిన్సిపల్, కేంద్రీయ విద్యాలయం, నిజామాబాద్	7981734937

కామారెడ్డి జిల్లా అధికారుల ఫోన్ నెంబర్లు

1. కలెక్టర్	8985070097
2. ఎస్‌పీ	8712686100
3. అదనపు కలెక్టర్	9492022330
4. జిల్లా ప్రణాళిక అధికారి	9989502398
5. డీఈవో	7995087612
6. వ్యవసాయ శాఖాధికారి	7288894623
7. భూగర్భ జలశాఖాధికారి	7032982027
8 డీపీఆర్‌వో	9542430351
9 డీఎస్‌వో	9392920539
10. పౌరసరాఫరాల మేనేజర్	7995050717
11. జిల్లా విద్యుత్ శాఖాధికారి	7901093953
12. జిల్లా మత్స్యశాఖాధికారి	9000422950
13. జిల్లా నీటి పారుదల శాఖాధికారి	7382378219
14. జిల్లామార్కెటింగ్ శాఖాధికారి	7330733215
15. ఐసీడీఎస్ పీడీ	9491160948
16. జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి	7288879814
17. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి	8985631636
18. ఆర్‌టీవో	9618651213
19. డీయంహెచ్‌వో	9441046896
20. జిల్లా పరిషత్ అధికారి	9440394281
21. షెడ్యూల్డ్ కులాల అధికారి	9959205332
22. ఆర్‌డీఓ (కామారెడ్డి)	9491036892
23. డీఎస్‌పీ (కామారెడ్డి)	8712686103
24. మున్సిపల్ కమిషనర్ (కామారెడ్డి)	9849907825
25. ఆర్‌టీసీ (డీఎం)	9959226018
26. ఆర్‌డీవో (ఎల్లారెడ్డి)	9492022119
27. డీఎస్‌పీ (ఎల్లారెడ్డి)	87126686104
28. ఎఫ్‌డీవో	9440810462
29. ఎక్సైజ్ సీఐ	9440902736
30. కమిషనర్ (ఎల్లారెడ్డి)	7815847476
31. నీటిపారుదలశాఖ డీఈ	9440138328
32. పంచాయతీరాజ్ డీఈ	8790717358
33. సీడీపీఓ (ఎల్లారెడ్డి)	9440847096

బాసర ఆలయ సమాచారం





● దేవస్థాన ఫోన్ నెంబర్లు :

కార్యాలయం	: 08752-255550
గదుల విచారణ కేంద్రం	: 08752-255503
పోలీసుస్టేషన్	: 08752-255120
రైల్వేస్టేషన్	: 08752-255504

- **పూజల వివరాలు :**
  అభిషేకం : ఉదయం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు టికెట్ ధర రూ. 500
  - ఒక టికెట్‌పై ఒక కుటుంబ సభ్యులకు అనుమతి
  - సాంప్రదాయ దుస్తులు మాత్రమే ధరించాల్సి ఉంటుంది.
- **అక్షర శ్రీకార పూజ :** ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆలయంలో రెండు మండపాల్లో జరుగును. ప్రధాన ఆలయం ఎదురుగా ఉన్న మండపంలో రూ. 1000ల టికెట్‌తో, ఆలయం వెలుపల ఉన్న మండపంలో రూ. 150 టిక్కెట్‌తో అక్షర శ్రీకార పూజలు జరిపించుకోవచ్చు.
  ఒక్కో టికెట్‌పై ఒక కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. అదనపు సభ్యులకు అదనపు టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.
- **సాధారణ దర్శనం :** ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. ప్రత్యేక దర్శన టికెట్లతో త్వరగా దర్శనం చేసుకునే సౌకర్యం కలదు.
- **ఇతర పూజలు :** ప్రతీ శుక్రవారం సరస్వతీ అమ్మవారికి పల్లకీ సేవా కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7.30 గంటలకు అమ్మవారి హారతి సమయంలో సరస్వతి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగిస్తారు. భక్తులు టికెట్ తీసుకొని కార్యక్రమంలో పాల్గొనవచ్చు. అలాగే గంగాహారతి పూజ, గోదావరికి నిత్య హారతి పూజ కూడా ఉంటుంది.
- **వసతి వివరాలు :** దేవస్థానం ఆధ్వర్యంలో ఏసీ, నాన్ ఏసీ గదులు అందుబాటులో కలవు.

దోమకొండ మండల స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లు

అధికారులు	సెల్ నంబర్లు:
సంజయ్‌రావ్ తహసీల్దార్ దోమకొండ	94910 36940
సంపత్ కుమార్ సీఐ బిక్కనూర్	87126 86153
మదుసూదన్ అబ్కారీ సీఐ దోమకొండ	87126 58986
రోచిష్మా సీడీపీవో దోమకొండ	80730 66009
కిరణ్ చైతన్య (విద్యుత్)ఏడీఈ దోమకొండ	94906 79219
రమేష్ ఎంపీడీవో దోమకొండ	9281 482061
గణేష్ ఎస్సై దోమకొండ	87126 86156
వెంకటేశ్వర్లువైద్యాధికారి	77805 31747
శివకుమార్ పశువైద్యాధికారి	95338 05080
రజనిఏపీఓ	91212 08299
బాలక్రిష్ణాఈరిగేషన్‌ఏఈ	79817 28050
ప్రదీప్‌కుమార్ ఏఈ(విద్యుత్)	90106 92951
పవన్‌కుమార్ ఏవో	72888 94613
ఎల్లయ్య ఏంఈవో	80087 98510
రాకేష్‌మండల సర్వేయర్	96661 64545
తిరుపతిరెడ్డిఎంపీవో	94402 59151

రోడ్డు పక్కనే ప్రమాదకరమైన బావి



సిరికొండ తండాకు వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న బావి ఇదే..

సిరికొండ మే 15: రోడ్డు ప్రక్కనే బావి ఉండడం ప్రమాదకరమని తెలిసిన అధికారులు గాని బావి యజమాని పట్టించుకోవడం లేదని ప్రయాణికులు చెపుతున్నారు. సిరికొండ గ్రామ సమీపాన గల మహిపాల్ తండాకు వెళ్లే రోడ్డు పక్కనే బావి ఉంది. వర్షాకాలంలో అయితే అక్కడ బావి ఉన్నదని కూడ కనిపించదు.ఎందుకంటే బావి చుట్టూ చెట్లు, గడ్డి ఏపుగా పెరుగుతుంది. దీని వల్ల అదమరిచి ఎవరైనా వెళ్లిన, ద్విచక్రవాహనదారులు ప్రయాణించిన ప్రమాదమంలో పడిపోయినట్లే భావించవచ్చు. బావిలో పడిపోతే అంతే సంగతులు. బావి వద్ద అధికారులు హెచ్చరిక బోర్డులు కూడ ఏర్పాటు చేయలేరు.ప్రమాకరంగా ఉందని తెలిసిన అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు గాని, రోడ్డు ప్రక్కన బారికేడ్లను ఏర్పాటు చేయక పోవడం విస్మయానికి గురిచేస్తుంది. ఈ రోడ్డుపై మహిపాల్ తండాతో పాటు లొంకతండాకు చెందిన గిరిజనులు రేయింబవళ్ల తిరుగుతారు. సిరికొండ గ్రామానికి చెందిన రైతులు, లొంక రామాలింగేశ్వరుని దర్శనానికి భక్తులు ఈ రోడ్డుపై నుంచి వెళ్తారు. పంచాయతీ రాజ్ అధికారులు గాని గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి బావి వద్ద హెచ్చరిక బోర్డులతో పాటు బారికేడ్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని రెండు తండాలకు చెందిన గిరిజనులు కోరుతున్నారు.

ప్రణాళిక లోపం.. పర్యావరణానికి శాపం

● రహదారి పక్కన చెట్లు నరికివేత...



బరంగేడ్గి శివారులో ప్రధాన రహదారి పక్కన చెట్లు నరికి వేసిన దృశ్యం

బీర్కూర్, మే 15:గత ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటించింది. ప్రస్తుతం మొక్కలు పెరిగి పెద్దవై ప్రయాణీకులకు నీడను ఇస్తున్నాయి. ఇదిలా ఉండగా ఉపాధిహామీ అధికారులు ప్రణాళికలు సరిగ్గా లేకపోవడం, వారి నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగలకు కింద పెరిగి పెద్దవైన చెట్లను విద్యుత్ శాఖ అధికారులు నరికి వేస్తున్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి పెంచి పెద్ద చేసిన చెట్లు నరికి వేతకు గురి కావడం ప్రయాణీకులను కలచి వేస్తోంది. గత ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం మరితహారం పేరిట గ్రామ గ్రామాన రహదా రుల పక్కన వేలాది మొక్కలు నాటించింది. ప్రస్తుతం మొక్కలు పెరిగి పెద్దవై ప్రయాణీకులకు నీడను ఇస్తున్నాయి. అయితే ఉపాధి హామీ అధికారుల ప్రణాళికలు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యుత్ తీగల కింద మొక్కలు నాటించారు. ప్రస్తుతం మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. నీడను కూడా ఇస్తున్నాయి. విద్యుత్ తీగల కింద మొక్కలు నాటించడం వల్ల మొ క్కలు పెరిగి పెద్దవై విద్యుత్ తీగలకు తగులుతున్నాయి. దీని వల్ల విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతుంది. దీంతో విద్యుత్ శాఖ అధికారులు కదిలారు. విద్యుత్ అంతరాయానికి విఘాగం కలిగిస్తున్న చెట్లను, కొమ్మలను నరికి వేయాలని అధికారులు తమ కింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది రంగంలోకి దిగి విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్లన, కొమ్మలను నరికివేశారు. దీంతో హరితహారం కింద నాటిన మొక్కలు పెరిగి పెద్దవై చెట్లుగా మారిన వేళ గొడ్డలి వేటుకు నేలకుళాయి. ఉపాధి హామీ అధికారులు సరైన ప్రణాళికలు రూపొందించి ఆనాడే మొక్కలను సరిగ్గా నాటించి ఉంటే ఈ రోజు నరికివేతకు గుర య్యేవి కావాని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. సాంబాపూర్ నుంచి బరంగేడ్గి డాబా వరకు ప్రధాన రహదారి పక్కన ఉన్న వందలాది చెట్లు నరికి వేతకు గురి కావడం అందరినీ బాధిస్తుంది. పర్యావరణానిక తూట్లు పొడచినట్లయింది. అధికారుల ప్రణాళిక లోపం వల్ల ప్రభుత్వ లక్ష్యం సరిగ్గా నెరవేరడం లేదని పలువురు ఆరోపించారు.

సమస్యలు పరిష్కరించని మండల సమావేశాలు ఎందుకు?

● మండల సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి ● గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు



సమావేశంలో అధికారులపైమండిపడుతున్న జడ్పీటీసీ ఇందిరా



సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు

డిచ్‌పల్లి, మే 15: సమస్యల పరిష్కారం కోసం ప్రతీ మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు పూర్తిస్థాయిలో అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు గైర్హాజరవడం పై మండల సమావేశంలో అధికారులపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిచ్‌పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముల్లంగి చిన్నోళ్ల నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైద్యఆరోగ్య శాఖ అధికారులు సమావేశానికి రాకుండా కేవలం సూపర్‌వైజర్‌లను మాత్రమే సమావేశానికి ఉన్నతాధికారులు పంపడంతో జడ్పీటీసీ దాసరి ఇందిరా అసహనం వ్యక్తం చేశాచారు. మండల సమావేశానికి వైద్యాధికారి ఎందుకు హాజరుకావడం లేదని, మండల స్థాయి ఆరోగ్య సమావేశాలకు జడ్పీటీసీ సభ్యురాలితో పాటు ప్రజాప్రతినిధులను ఎందుకు ఆహ్వానించడం లేదని జడ్పీటీసీ ఇందిరా మండిపడ్డారు. కు.ని ఆపరేషన్‌లు డిచ్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఎందుకు నిలపివేశారని ప్రశ్నించారు. ఇటీవల కుక్క కాటు వేసిన వ్యక్తిని ఇంజక్షన్ కోసం పంపితే తమ వద్ద టీకాలు లేవని సిబ్బంది తిప్పివాపాస్ పంపడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు ఆశించిన స్థాయిలో రావడం లేదని ఎంపీటీసీ సభ్యులు అమృతాపూర్ సాయిలు, అధికారులను నిలదీశారు. వేసవిలో తాగు నీరు రాకుంటే ఎలా అని అధికారులు తాగునీటి సరఫరా పట్ల చొరవ చూపడం లేదన్నారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందించలన్నారు. ధర్మారం(బి) గురుకుల పాఠశాలలో 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ జరుగుతుందని, ఈ ప్రక్రియ సజావుగా చేపడుతున్నమని ఆన్‌లైన్‌లో ప్రక్రియ కొనసాగుతోందని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి నివారణకు గ్రామాల్లో వరల్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధి సుజాత పేర్కొన్నారు. చిన్న పిల్లలపై అత్యాచారాలు జరగకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నమన్నారు. సీఎంసీ ఆసుత్రివద్ద రోడ్డు ఇరుకుగా మార్చేశారని వెంటనే బైపాస్ రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు కోరారు. ఈప్రాంతంలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సభ్యులు వాపో యారు. వర్షాకాలం సమీపిస్తున్న ఇంత వరకు వ్యవసాయశాఖ అధికారులు ఎరువులు,విత్తనాలు అందించడం లేదని, జీలుగువిత్తనాల కోసం వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నమని ఎంపీటీసీ సభ్యులు పేర్కొన్నారు. జీలుగు విత్తనాల డిమాండ్‌పై ఉన్నతాధికారుల నివేదిక అదజేశామని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి భావన తెలిపారు. మండల సమావేశానికి గైర్హాజరైన ట్రాన్స్‌కో ఏఈ సాయిలు, ఆర్ అండ్‌బీ ఏఈ మరియు, పశుసంవర్ధశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సభ్యులు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ చిన్నోళ్ల నర్సయ్య మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్న కారణంగా సమావేశాలకు అధికారులు హాజరుకావాలని పేర్కొన్నారు. అమ్మఆదర్శ పాఠశాలలో మౌళిక సదుపా యాల కల్పనకు చర్యలు తీసుకోవలన్నారు. గ్రామాల్లో రక్షిత ట్యాంకుల క్లోరినేషన్ రెండు రోజులకోసారి జరపాలని కార్యదర్శులు తాగునీటి ఎద్దడిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ దాసరి ఇందిరాను ఎంపీడీవో రవీందర్, సూపరిండెంట్ నివేదితలు సన్మానిం చారు. ఈకార్యక్రమంలో ఎంపీవో,ఎంఈవో, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండల సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పస్కనర్సయ్య

ఆర్మూర్‌రూరల్, మే15: ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పస్కనర్సయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలో చేపట్టిన అభివృద్ధి పనులపై నివేదికలు చదివి వినిపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు సమయంలో, లారీలలో ధాన్యం వెళ్ళిన తర్వాత రైస్‌మిల్ యాజమానులు కడ్తా తీస్తున్నారని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని గోవింద్‌పేట్ ఎంపీటీసీ యాల్ల రాజ్‌కుమార్ సభ దృష్టికి తీసుకువచ్చారు. సివిల్‌సప్లయ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారా లేదా అని, ఏలాంటి చర్యలు తీసుకున్నారో తమకు తెలియజేయాలని తహసీల్దార్ గజానంద్ అన్నారు. ఈ సమావేశంలో 11శాఖల సంబంధించిన నివేదికలు సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మెట్టు సంతోష్, ఎంపీడీవో సాయిరాం, తహసీల్దార్ గజానన్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సురేష్, ఏపీఎం గంగారాం, ఎంపీటీసీలు ఎంసీ. గంగారెడ్డి, మహేందర్, బాల్‌నర్సయ్య, దేగం ఎర్రవ్వ, లక్ష్మీమల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, హన్మాండ్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా భగలాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిలో యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, మే 15: ఎల్లారెడ్డి పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో ఆర్టీసీ బస్ డిపో పక్కన బుధవారం అష్టమిని పురస్కరించుకుని భగలాముఖి జన్మనది వేడుకలను జ్యోతిష్య పండితులు పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, వివిధ పండ్ల రసాలతో అభిషేకాలు, మధ్యాహ్నం యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పీఠ నిర్వాహకులు క్రాంతి పటేల్ మాట్లాడుతూ.. సమస్యలతో బాధపడుఉన్న వారు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు.యజ్ఞం, అభిషేకాలు, కుంకుమార్చనలు మహిళలు ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ప్రజలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవీపేటలో 31మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు

నవీపేట,మే15: నవీపేట మండలంలో మంగళవారం రాత్రి 31.2మిల్లి మీటర్ల వర్షపాతం కురిసింది. అర్ధరాత్రి తర్వాత భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురియడంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత కొన్ని రోజులతో వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలు అకాల వర్షం కురియడంతో వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు.

చికెన్ దుకాణదారులకు నోటీసుల జారీ



నవీపేట అంగడిబజార్‌లో వేసవి చికెన్ వ్యర్థాలు

నవీపేట,మే15: మండల కేంద్రంలోని పలు చికెన్ దుకాణదారులతో పాటు చేపల దుకాణదారులకు బుధవారం అధికారులునోటీసులు జారీ చేశారు. ఇటీవల పలువురు చికెన్ దుకాణదారులు, చేపల దుకాణదారులు సంబంధిత వ్యర్థాలను అంగడిబజార్‌లో వేయడంతో దుర్వాసన వస్తుందని పలువురు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం ఎంపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్‌లు గ్రామంలోని పలు చికెన్ దుకాణదారులతో పాటు చేపల దుకాణదారులకు నోటీసులు అందజేశారు. సంబంధిత వ్యర్థాలను గ్రామంలో కాకుండా గ్రామ శివారులోని నిర్జన ప్రదేశాలలో వేయాలని సూచించారు.

డిచ్‌పల్లిలో కురిసిన భారీ వర్షం



విద్యుత్ స్తంభాలు మరమ్మత్తులు చేస్తున్న అధికారులు

డిచ్‌పల్లి,మే 15: మండలంలోని కమలాపూర్, దూస్‌గాం,మిట్టపల్లి, నడి మి తండా,నక్కలగుట్ట తండా, ప్రాంతాల్లో బుధవారం తెల్లవారు జామున ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు కిందపడిపోయాయి. అర్ధరాత్రి 1గంట నుంచి ఉదయం 8గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో విద్యుత్ శాఖ ఏఈ సాయిలు ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలను, తీగలను మరమ్మతులు చేసి విద్యుత్ పునరుద్ధరించారు. గాలి వర్షంతో రైతులు ఆందోళనకు లోనయ్యారు. విద్యుత్ అధికారులు మరమ్మతులు చేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

మహ్మాద్‌నగర్, కొమలంచలలో రైతుల ధర్నా

నిజాంసాగర్ (మహ్మాద్‌నగర్), మే 15: మహ్మాద్‌నగర్ మండల కేంద్రంలో బుధవారం రైతులు ధర్నా చేపట్టారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం లేదని, రైస్ మిల్లర్లు ఇష్టారీతిన కోతలు విధిస్తున్నారన్నారు. వాతావరణంలో కూడా మార్పులు వచ్చి వర్షాలు కురుస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కొమలంచ గ్రామంలో సైతం రైతులు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న స్థాని తహసీల్దార్ క్రాంతి కుమార్, సీఐ సత్యనారాయణ, ఎస్సై సుధాకర్‌లు అక్కడికి చేరుకుని రైతన్నల తో మాట్లాడారు. లారీలు ఏర్పాటు చేస్తామని, కోతలు విధించకుండా చూస్తా మని హామీ ఇవ్వడంతో రైతన్నలు శాంతించారు. ధర్నాలో రైతులు రాజు, సాయిలు, కాశీరాం, దుర్గయ్య, మల్లారెడ్డి, రైతులు తదితరులున్నారు.



మహ్మాద్‌నగర్‌లో ధర్నా చేస్తున్న రైతులు

బెస్ట్ అవైలబుల్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, మే 15: 2024-25 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతిలో (నాన్ రెసిడెన్షియల్) 102 సీట్లు, ఐదవ తరగతిలో (రెసిడెన్షియల్) 101 సీట్లు కేటాయించినందున ప్రవేశాల కోసం అర్హులైన షెడ్యూల్ కులాల విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుంచి జిల్లా నూతన కలెక్టరేట్‌లోని షెడ్యూల్ కులాల కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చని ఒకటవ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థిని విద్యార్థులు 1-6-2018 నుంచి 31-5-2019 మధ్య జన్మించి ఉండాలని తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారు లక్షా 50వేలు, పట్టణ ప్రాంతం వారు 2లక్షలకు మించరాదన్నారు. 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 4వ తరగతి బోనాఫైడ్, ప్రోగ్రెస్ కార్డు జిరాక్స్ తప్పక జత చేయాలన్నారు. కుల, ఆదాయ, నేటివిటి, పుట్టినతేదీ, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ పత్రాలను గెజిటెడ్ అధికారి చేత అటెస్టేషన్ చేయించి దరఖాస్తులు జూన్ 7లోగా సమర్పించాలన్నారు. జూన్ 11న జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడుతుందని ఆమె తెలిపారు.

గుండెపోటుతో ఏవో మృతి


ప్రవీణ్ (ఫైల్)

ధర్పల్లి, మే 15: మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మండల వ్యవసాయ అధికారిగా 2012 నుంచి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఆయన ఇక్కడే పోస్టింగ్ లభించింది. దాదాపు 12 సంవత్సరాలుగా మండలంలో రైతులకు అందుబాటులో ఉంటూ వారి మన్ననలను పొందిన ప్రవీణ్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని దిగ్భ్రాంతికి లోనయ్యారు. అందరితో కలుపుగోలుపుగా ఉండే ప్రవీణ్ పలుమార్లు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డులు వచ్చాయి. ఇంట్లోనే గుండెపోటు రావడంతో ఆయనని ఆసుపత్రికి తరలించారు. ఆలోపే ఆ యన తుదిశ్వాస విడిచారు. ప్రవీణ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నా రు. ప్రవీణ్ స్వస్థలం భీంగల్ మండలం చెంగల్ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, అధికారులు, రైతులు వెంటరాగా ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు. ధర్పల్లి మండలంతో పాటు ఇందల్వాయి మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా బాధ్యతలను సైతం నిర్వహిస్తున్న ఆయన మండలంలోని దుబ్బాక గ్రామానికి ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఏవోల సంఘం అధ్యక్షుడిగా సైతం ఆయన నియమితులయ్యా రు. అంత్యక్రియలకు మండల అభివృద్ధి అధికారి బాలకిషన్, తహసీల్దార్ మాలతి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి అధి కారులు, ప్రముఖులు హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వివిధ శాఖలలో పోస్టులను భర్తీ చేయాలి

పెద్దబజార్, మే 15: వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలో పనిచేస్తున్న వెయ్యి మంది రిటైర్డ్ అయిన పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు ఓమయ్య, రాజన్న, రఘురాం, రంజిత్ పాల్గొన్నారు.

టాటా ఏస్, బోలేరో వాహనాలు ఢీ

● ముగ్గురికి తీవ్ర గాయాలు

నవీపేట, మే 15: మండల కేంద్రంలోని బాసర రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో బుధవారం రాత్రి టాటా ఏస్, బోలేరే వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్‌ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. బాసర నుండి నిజామాబాద్ వైపు చెరకు కట్టలతో బోలేరే వాహనం వెళ్తుండగా నవీపేట నుండి శివతండాకు వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో టాటా ఏస్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని బాధితులను 108లో చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారి పేర్లు తెలియరాలేదని ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో బోలేరే వాహనం బోల్తా పడిందని ఎస్‌ఐ వివరించారు. ప్రమాదంపై విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సుల సమాచారం

నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి వెళ్లే బస్సుల వివరాలు..

తిరుపతి, లహరి (ఏసీ)	మధ్యాహ్నం 1.30, రాత్రి 8.00
భద్రాచలం, సూపర్‌లగ్జరీ	ఉదయం 6, సాయంత్రం 4
బెంగుళూరు, లహరి (ఏసీ)	3.45
గుంటూరు, సూపర్‌లగ్జరీ	5.15, 6.30, 7.30
నాగ్‌పూర్, లహరి నాన్ (ఏసీ)	8.30, 9.45
పామూరు, సూపర్‌లగ్జరీ	2.00, 3.15, 4.30

హైదరాబాద్ మీదుగా...

శంషాబాద్, ఇంద్ర (సికింద్రాబాద్)	ఉదయం 5.00, 11.00, సాయంత్రం 5.30, 7.00, 8.30
జూబ్లీ బస్టాండ్, ఇంద్ర	ఉదయం 4గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ప్రతి అరగంటకు
సికింద్రాబాద్, సూపర్‌లగ్జరీ	ఉదయం 3.30 రాత్రి 11 గంటల వరకు ప్రతి అరగంటకు

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	9959226022

CLASSIFIEDS

CHANGE OF NAME

I, JAMEEL AHMED (OLD NAME) R/O H.NO: 9-13-73, MOHAMMADIA COLONY, NIZAMABAD, T.S. I HAVE CHANGED MY NAME AS MOHAMMED JAMEEL AHMED (NEW NAME) S/O SHAIK AHMED
AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
FOR SALE BEAUTICIAN COMPUTERS WANTED MOBILE REPAIRING ELECTRONICS EDUCATION AUTOMOBILES

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282

ఇష్టారాజ్యం!

- రూల్స్ పాటించని వాహనదారులు
- రెడ్ సిగ్నల్‌పడినా ఆగని వాహనాలు
- అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు


అంబేద్కర్‌చౌరస్తాలో ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ పడినా యథేచ్ఛగా వెళ్తున్న వాహనదారులు

ఆర్మూర్‌టౌన్, మే 15: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నారు. ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ పడినా వాహనాలు ఆపకుండా వెళ్తున్నారు. మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయడంతో వాహనదారులు తమ వాహనాలను రెడ్ సిగ్నల్ పడినప్పుడు నిలిపి గ్రీన్ సిగ్నల్ పడగానే వెళ్లాల్సి ఉంటుంది. కానీ వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా ఇష్టారీతిన వాహనాలు నడిపిస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది.

ట్రాఫిక్ సీఐగా ఓడి రమేష్ బాధ్యతలు స్వీకరణ

ఆర్మూర్ ట్రాఫిక్ సీఐగా ఓడి రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్‌వీల్లర్స్ నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించాలని, రోడ్డుపై వాహనాలు పార్క్ చేయవద్దని సూచించారు. అలాగే రోడ్లపై వివిధ రకాల పండ్లు అమ్మేవారిని ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుళ్లు నర్సింగ్‌రావు, నారాయణ, హోంగార్డు మోహన్‌లు పాల్గొన్నారు.


మామిడిపల్లి చౌరస్తాలో పండ్లవ్యాపారులకు సూచనలు చేస్తున్న ట్రాఫిక్ సీఐ

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో మదురిమ


సమావేశానికి హాజరైన సభ్యులు

నిజామాబాద్ రూరల్, మే, 15: నిజామాబాద్ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పీహాల్‌లో ఎంపీపీ అనూష అధ్యక్షతన జరిగింది. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తవడంతో కేవలం ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు మాత్రమే హాజరయ్యారు. మండలంలో నెలకొన్న సమస్యలను సభ్యులు లేవనెత్తారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో తాగునీటి వసతికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తరేషన్ కార్డులు అర్హులైనవారి సిద్ధం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ అనూష, వైస్ ఎంపీపీ సాయిలు, జడ్పీటీసీ సుమలత, ఎంపీటీసీలు దొంతు శాంత, అంశాల నీరజ, పెంబడి ఆమని, అంకల గంగాధర్, సుధీర్‌లతోపాటు ఇన్‌చార్జి ఎంపీడీవో మధురిమ, సూపరింటెండెంట్ ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒన్నాజిపేట్ సింగిల్‌విండో చైర్మన్ ఏకగ్రీవం


ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న డీసీవో

ధర్పల్లి, మే 15: మండలంలోని ఒన్నాజిపేట్ సింగిల్‌విండో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. బుధవారం డీసీవో శ్రీనివాస్‌రావు సింగిల్‌విండో చైర్మన్‌గా జనార్దన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇంతకు ముందు ఉన్న చైర్మన్ రాజేందర్‌రెడ్డిపై ఇటీవల 9మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 22న ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో రాజేందర్‌ను తొలగించారు. అప్పుడే ఇన్‌చార్జి బాధ్యతలను వైస్ చైర్మన్ రాములుకు అప్పగించారు. నూతన చైర్మన్ ఎన్నిక కోసం డీసీవో శ్రీనివాస్‌రావు పాలకవర్గ సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జనార్దన్ ఒక్కడే చైర్మన్ కోసం నామినేషన్ వేశారు. దీంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. చైర్మన్ చేత డీసీవో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సంబంధిత ధ్రువపత్రాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం నూతన చైర్మన్ జనార్దన్ మాట్లాడుతూ.. సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను డైరెక్టర్లు, పలువురు రాజకీయ నాయకులు సన్మానించారు. కాగా మండలంలోని రామడుగు, ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి సింగిల్‌విండోలపై రాష్ట్ర ఎన్నికల కమిటీకి సమాచారాన్ని అందించామన్నారు. త్వరలోనే రాష్ట్ర అధికారులు నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాములు, సీఈవో గంగ నర్సయ్య, మాజీ సర్పంచ్ భగవాన్‌రెడ్డి, గంగారెడ్డి, సుభాష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర స్వామి దేవాలయం



భిక్కనూరు, మే 15: కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర స్వామి ఆలయం నిత్యం భక్తులతో కిటకిటలాడుతోంది. ఈ ఆలయాన్ని సిద్ధగిరి, రామగిరి అనే యోగి పుంగవులు 400ఏళ్ల క్రితమే నిర్మించారని, దోమకొండ సంస్థానాధీశులు సిద్ధరామేశ్వర ఆలయాన్ని ఇలవేల్పుగా చేసుకొని ప్రార్థించినట్లు చరిత్ర చెబుతుంది. ప్రతిరోజూ స్వామివారికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతుంటాయి. ప్రతీ సోమవారం, ఆలయ బ్రహ్మోత్సవాలు, శివరాత్రి, శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు, జాతర నిర్వహిస్తారు. ప్రతీ సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం గదులు అందుబాటులో ఉన్నాయి. ఆలయ ప్రాంగణంలో మాతా భువనేశ్వరి అమ్మవారు, కుమారస్వామి, దత్తాత్రేయ, హనుమాన్, వీరభద్ర, నవగ్రహ ఆలయాలు ఉన్నాయి. ఆలయ సమీపంలో హరహరపుత్ర అయ్యప్ప ఆలయం ఉంది. ఆలయంలోని మూలబావి ఎంతో పవిత్రమైనది. పాతాళగంగతో సమానంగా భావించే ఈ బావిలోని నీటితో దీర్ఘకాలిక వ్యాధులు నయమవడంతో పాటు ఈ నీటితో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ బావిలో నీరు ఎప్పుడు ఉంటాయి. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక కృషితో ఎంతో చరిత్ర కలిగిన ఆలయ ప్రాంగణంలోని కోనేరును ఇటీవలే పునరుద్ధరించారు. ఈ ఆలయానికి రైలు మార్గం గుండా, రోడ్డు గుండా చేరుకోవచ్చు.

లైంగిక వేధింపులు గురిచేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి

కామారెడ్డి టౌన్, మే 15: కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్న జిల్లా అధికారులను వెంటనే సస్పెండ్ చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో మహిళా ఉద్యోగులు వేధింపులు భరించలేక రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకుండా మహిళా ఉద్యోగులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించాలని దర్యాప్తు జరిపి సంబంధించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈ ఘటనపై సీపీఎం పార్టీ తరఫున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

కొబ్బరిచెట్టుపై పిడుగుపాటు

బాన్సువాడ, మే 15: కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అప్రమత్తమైన సిబ్బంది ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. పట్టణంలోని మహేశ్వరి థియేటర్ ప్రాంగణంలో గల కొబ్బరిచెట్టుపై పిడుగు పడడంతో మంటల చెలరేగాయి. పెద్దశబ్దంతో పిడుగు పడటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.


చెట్టుపై చెలరేగుతున్న మంటలు


ఎల్‌వోసీని అందజేస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ఎల్లారెడ్డి, మే 15: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన పైడాకులు నర్సింలు గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో గుండెపోటు సమస్యతో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు ఆపరేషన్ చేయాలని తెలుపగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావును సంప్రదించగా వెంటనే స్పందించి రూ.లక్షా 60వేల ఎల్‌వోసీ చెక్కును కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అందుకు కుటుంబ సభ్యులు మాట్లా డుతూ ఎమ్మెల్యే స్పందించి ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని తెలిపారు.

నారాయణఖేడ్ ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డిటౌన్, మే 15: ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యునరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జి చేయించడంపై ఖండిస్తున్నట్లు టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రాజేష్‌లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహించిన పోలింగ్ సిబ్బందికి ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గంలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో రెమ్యూనరేషన్ చెల్లించగా, నారాయణఖేడ్‌లో మాత్రం తక్కువ రెమ్యూనరేషన్ ఇచ్చారని, ప్రభుత్వ ఉత్తర్వులు అమలుచేయలలని అడిగినందుకు ఉపాధ్యాయ, ఉద్యోగులపై ఆర్డీఓ ఆదేశాలతో పోలీసులు విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసు

కామారెడ్డిటౌన్, మే 15: కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని శివరాంరెడ్డిపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీరంగం సుహాసిని అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతుండడంపై ఆమెకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు డీఈవో రాజు బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. 2018 నుంచి 2021 వరకు యూఎస్ఏను సందర్శించడానికి అనుమతించబడినా తిరిగి విధులకు హాజరుకాలేదని పేర్కొన్నారు. సీసీఏ నియామాల ప్రకారం ఆమెపై 1991 యొక్క నియమం(20) ప్రకారం అభియోగాల ఆర్టికల్ రూపొందించబడిందని, విచారణకు స్పందించలేదని, అనుమతి లేకుండా యూఎస్ఏలో ఉంటున్నాడని పేర్కొంటూ నివేదికను సమర్పించారని తెలిపారు. ఐదేళ్లకు మించి విధులకు గైర్హాజరైతే సేవకు రాజీనామా చేసినట్లుగా పరిగణించబడుతుందని తెలిపారు.

బాధితులకు సెల్‌ఫోన్‌ల అందజేత

దోమకొండ, మే 15: దోమకొండలో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు బుధవారం ఎస్‌ఐ గణేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రింకుగౌతమ్, రాగాలు రవి, కుంచాల తిరుపతిలకు సెల్‌ఫోన్‌లు గుర్తించి అందించామని తెలిపారు. సెల్‌ఫోన్‌లు పోతే వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈఐఆర్ ద్వారా గుర్తించి సెల్‌ఫోన్‌లను అందిస్తామని తెలిపారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: శివ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బెరం క్వా పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 24-05-2024, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 1-10-85, 1 వ అంతస్తు, దేవి లాడ్జ్ X రోడ్, నిఖిల్‌సాయి హోటల్ ఎదురుగా నిజామాబాద్ -III

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
GBAWDPJ2311140001	VIJAY NARVA	BODHNPJ2311220003	TANVEER BEGUM
BODHNPJ2311060003	BANGARE LAXMAN	BODHNPJ2311230010	ASHWAQ SHAIK
BODHNPJ2311130001	YASMEEN BEGUM	BODHNPJ2312010005	NENAVTH VINOD KUMAR
BODHNPJ2311160015	KALLEM YELLAPPA	KMRD2PJ2311110005	BATTA RAJALINGAM
BODHNPJ2311210004	ATHKURI MAHESH	TNIZAPJ2311100001	MUDDEVADA NAGESH

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ యం.అశోక్ కుమార్ సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 16.05.2024 స్థలం: నిజామాబాద్
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.140	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.145	రూ.275	రూ. 295

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.72,400	రూ.66,800	రూ.860

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : కింగ్ డమ్ ఆఫ్ ది ప్లానెట్ (తెలుగు) (10.30)
: కృష్ణమ్మ (1.40, 7.45, 10.40)
: బాక్ (4.35)
స్క్రీన్-2 : కృష్ణమ్మ (10.20) : ప్రతినిధి-2 (1.15)
: కింగ్ డమ్ ఆఫ్ ది ప్లానెట్ (తెలుగు) (4.10)
: కింగ్ డమ్ ఆఫ్ ది ప్లానెట్ (ఇంగ్లీష్) (7.20, 10.30)
స్క్రీన్-3 : శ్రీకాంత్ (హిందీ) (10.25, 1.25, 7.20, 10.20)
: ఆ ఒక్కటి అడక్కు (4.25)
స్క్రీన్-4 : ప్రతినిధి-2 (10.40, 7.35, 10.30)
: ఆరంభం (1.35)
: ప్రసన్నవదనం (4.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఆ ఒక్కటి అడక్కు (10.45, 1.45, 7.40)
: ప్రతినిధి-2 (430, 10.30)
స్క్రీన్-2 : కృష్ణమ్మ (1.40, 7.40)
: బాక్ (4.30)
: ఆ ఒక్కటి అడక్కు (10.30)
స్క్రీన్-3 : కింగ్ డమ్ ఆఫ్ ది ప్లానెట్ (తెలుగు) (10.45, 1.45, 7.30, 10.30)
: కింగ్ డమ్ ఆఫ్ ది ప్లానెట్ (ఇంగ్లీష్) (4.40)

దేవి : టిల్లు స్క్వేర్ (11.15, 2.15)
: ఆ ఒక్కటి అడక్కు (6.15, 9.15)
లలితమహాల్ : ప్రతినిధి-2 (11.15, 2.15, 6.15 9.15)
నటరాజ్ : కింగ్ డమ్ ఆఫ్ ది ప్లానెట్ (తెలుగు) (11.15, 2.15, 6.15 9.15)
విజయ్ : కృష్ణమ్మ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్